**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 07.11.2017.**

# <u>హెల్మెట్ లేకపోవడం వలన రోడ్డు ప్రమాదంలో తలకు గాయమై</u>
# <u>ప్రాణాలు కోల్పోయిన పాలిటెక్నిక్ విధ్యార్థి</u>

విజయవాడ నగరం నందు ఏదో ఒక ప్రాంతంలో జరుగుతున్న రొడ్డు ప్రమాదాలు గురించి విశ్లేషిస్తే ఎక్కువ మంది తలకు గాయమై మృతి చెందడం జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు, విజయవాడ నగరమందు సురక్షిత మరియు ప్రమాద రహిత ప్రయాణం అదే విధంగా ట్రాఫిక్ క్రమబద్దీకరణకు నగర పోలీస్ శాఖ పలు చర్యలు తీసుకుని వాటిని అమలు చేయడం జరుగుతోంది.

ది.07.11.2017వ తేది శ్రీకాకుళం జిల్లా, రేగడి ఆముదాలవలసకు చెందిన కొడదాటి దుర్గాప్రసాద్ (22) పాలిటెక్నిక్ పూర్తిచేసినాడు. లోకోపైలెట్ ఉద్యోగాలు నోటిఫికేషన్ పడినందున గుంటూరులొ కోచింగ్ తీసుకొను నిమిత్తం విజయవాడ, ఎనికేపాడు, ఆగ్రోక్వాట్రస్‌లో ఉంటున్న తన పెద్దనాన్న ఇంటివద్ద ఉండి కోచింగ్ తీసుకొవాలని ది.06.11.2017వ తేది ట్రైన్‌లో శ్రీకాకుళం నుండి బయలుదేరి విజయవాడ ఉదయం 7.00 గంటలకు వచ్చినాడు, విజయవాడ, ఎనికేపాడు, ఆగ్రోక్వాట్రస్‌లో ఉంటున్న తన పెద్దనాన్న ఇంటికి వెళ్ళి స్నానం చేసి రామవరప్పాడు ఆంజనేయ స్వామి గుడికి వెళ్ళి వస్తానని తన పెద్దనాన్న గారి అబ్బాయికి ఉన్నటువంటి మోటారు సైకిల్ తీసుకుని రామవరప్పాడు ఆంజనేయస్వామి గుడికి వెళ్ళి తిరిగి ఎనికేపాడు వస్తుండగా రామవరప్పాడు చిన్నవంతెన వద్దకు వచ్చు సరికి తనకు ఎదురుగా ఉన్న ఆటోను తప్పించబోయి ప్రమాద వశాత్తు క్రింద పడటం జరిగింది. ఈ క్రమంలో వెనుక వైపున వస్తున్న లారి దుర్గాప్రసాద్ (22) తలపైనుండి వెళ్ళుట వలను అక్కడే మృతి చెందడం జరిగింది. హెల్మెట్ ధరించక పోవడం వలన తన విలువైన ప్రాణాలను పోగొట్టుకొవడం జరిగింది.

ఈ క్రమంలో గత కొద్ది రోజులుగా విజయవాడ నగరం నందు హెల్మెట్‌ను ధరించుట వలన రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు తమ ప్రాణాలు రక్షించు కోవచ్చునని అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వలన వాహనచోదకులు వారి గమ్య స్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని అదేవిధంగా హెల్మెట్‌పై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లు ప్రజల రక్షణ కోసమేనని, హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపుతున్న వారిని ఆపి హెల్మెట్ ధరించాలి అని హెల్మెట్ యొక్క ఆవశ్యకతను తెలియజేయడం జరుగుతున్నది.

ఈ సందర్భంగా విజయవాడ లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ కాంతీ రాణా ఐపిఎస్ గారు మాట్లాడుతూ... హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించి ఉంటే తమ విలువైన ప్రాణాలను కాపాడుకుని బయటపడే వారని డిసిపి గారు విచారం వ్యక్తం చేశారు.

-- xx --